మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# శ్రీకురుమతి కొండకు పోటెత్తిన భక్తజనం


స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

**చిన్న చింతకుంట, మార్చి29 ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. శనివారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచి కాకుండా పల్లె ప్రాంతాల నుంచి ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కాలినడకన భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం నుంచి భక్తులు కొండ దిగువ నుంచి ప్రధాన మెట్ల మీదుగా స్వామి వారి సన్నిధి వరకు క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. కురుమూర్తి వాస..గోవిందా గోవిందా అంటూ భక్తుల గోవింద నామస్మరణతో శ్రీకురుమతి గిరులు పులకరించాయి. నేడు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు స్వామి వారికి కొత్త మట్టి కుండలో పచ్చిపులుసు, పరమాన్నంతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి కొండకు తరలివచ్చిన భక్త జనానికి దాహార్తి తీర్చేందుకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ త్రాగినీరు నరేందర్‌జి పంపిణీ చేశారు. నూతన సంవత్సర ఉగాది పర్వదినానికి ఒకరోజు ముందు అమావాస్య రోజు హైదరాబాద్ పట్టణానికి చెందిన భక్తులు బాయికాడి చెన్నప్ప, బుచ్చన్న, నామాల రమేష్, రాములు కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. ఉగాది పర్వదినాన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి దంపతులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

# ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ

● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి రేషన్ దుకాణాల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఒకటో తేదీ నుంచి జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాల్లో అర్హులైన లబ్ధిదారులందరికీ సన్నబియ్యం సరఫరా చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు, అందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. దీంతో దేశంలో పేదలకు సన్న బియ్యం పంపిణి చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవనుందని కలెక్టర్ సంతోష్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యంను అందించడం ద్వారా 2,43,107 రేషన్ కార్డు దారులకు లబ్ధి చేకూరుతుందని, జిల్లా వ్యాప్తంగా 4946.455 మెట్రిక్ టన్నుల బియ్యం రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే ఏఎఫ్ఎస్‌సీ ద్వారా 18,845 లబ్దిదారులకు 57,651 యూనిట్లతో 659.575 మెట్రిక్ టన్నుల బియ్యం, ఎఫ్ఎస్‌సీ ద్వారా 2,24,226 లబ్ధిదారులకు 7,14,420 యూనిట్లతో 4,286.520 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని, ఏపీ ద్వారా 36 మంది లబ్ధిదారులకు 42 యూనిట్లతో .0360 టన్నుల బియ్యం అందిస్తున్నామని. మొత్తం కలిపి అన్ని కార్డుల ద్వారా 2,43,107 కార్డులకు గాను 7,72,113 యూనిట్లతో మొత్తం 4946.455 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అందించడం జరుగుతుందని ఇది ఎంతో సంతోషకరమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రభుత్వం అందచేసే సన్నబియ్యాన్ని అర్హులైన రేషన్ కార్డుదారులు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి సంబంధిత రేషన్ డీలర్ల వద్ద నుంచి తీసుకోవాలని... ఇప్పటికే ఆయా రేషన్ దుకాణాల్లోకి సన్న బియ్యం పంపించే రవాణా ప్రక్రియ కూడా పూర్తయ్యిందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

# ఆర్టీసీ బస్సు ఇన్నోవా కారు ఢీ

- ఐసీఎస్ ఆఫీసర్ మృతి


ప్రమాదానికి గురైన కారు-బస్సు


మృతి చెందిన ఐపీఎస్ అధికారి సుధాకర్‌పటేర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 29 ప్రభాతవార్త:** శ్రీశైలం ఘాట్ రోడ్డులో శనివారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన ఐపిఎస్ అధికారి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సిఐ శంకర్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్రకు చెందిన ఐపిఎస్ అధికారి సుధాకర్ పటేర్, మరి కొందరితో కలిసి టిఎస్ 09 ఎఫ్‌డీ 1166 నెంబరు గల ఇన్నోవా కారులో శనివారం శ్రీశైలం దైవ దర్శనానికి బయలు దేరారు. శ్రీశైలం నుండి హైదారాబాద్ వెళుతున్న బిహెచ్‌ఇఎల్ డిపో బస్సు, ఇన్నోవా కారు దోమలపెంట సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఐపిఎస్ అధికారి సుధాకర్ పటేర్‌తో పాటు మరో వ్యక్తి భగవత్ కృష్ణారావు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను అచ్చంపేట ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం వెల్దండ మండల సమీపంలోని యెన్నం హాస్పటల్‌కు తరలించారు. కాగా చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందినట్లు సిఐ తెలిపారు. వారి మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీక పండుగలు

## దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

**చిన్న చింతకుంట, మార్చి 29 ప్రభాతవార్త:** మతసామరస్యానికి ప్రతీక నిలిచే పండుగలను సంతోషంగా జరుపుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని సంత బజార్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. అంతకుముందు ముస్లిం సోదరులకు పండ్లు, ఖర్జూరాలను తినిపించి ఉపవాస దీక్షలను విరమింప చేశారు. ముస్లిం సోదరులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి ,విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టెం శివకుమార్, వెంకటేష్, మైనార్టీ నాయకులు మహమూద్, వజీర్ బాబు, ఫారుక్, ఖజమైనదిన్, అహ్మద్, రహమత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు నూతన సంవత్సరాది ఉగాది

● షడ్రుచుల సమ్మేళనం..వసంత కోకిలల మధురగానం
● సాగుకు సన్నద్ధమయ్యేందుకు ఉగాది శుభారంభం
● జీవిత పరమావధిని తెలిపే ఉగాది పండుగ నేడు



**భూత్పూర్, మార్చి 29, ప్రభాతవార్త :** చతుర్ముఖుడైన బ్రహ్మ సృష్టికార్యాయానికి శ్రీకారం చుట్టిన అతి పవిత్రమైన రోజు ఉగాది. సోమకుడనే రాక్షసుడు బ్రహ్మ నిద్రిస్తున్న సమయంలో వేదాలను దింగిలించి సముద్రగర్భంలో దాస్తాడట. అందుకు బ్రహ్మ శ్రీమహావిష్ణువును వేడుకోగా, విష్ణువు మత్స్యావతారం దాల్చి సోమకుడిని హతమార్చి వేదాలను తిరిగి బ్రహ్మకు అప్పగిస్తాడట. అప్పుడు బ్రహ్మ 'చైత్రమాసే జగద్బ్రహ్మే ససర్జ ప్రథమే' అంటూ చైత్రమాసంలో తొలిరోజైన శుద్ధ పాడ్యమి నాడు సకల జగత్తును సృష్టించాడట. ఇదేయుగానికి అది యుగాదికా కాలక్రమంలో యుగాది కాస్త ఉగాది మారిందని పౌరాణికి ఇతిహాసాలు పేర్కొంటున్నాయి. సృష్టి ఆరంభమై నూతన యుగానికి శంఖం పూరించింది కాబట్టి ఉగాది పర్వదినం తెలుగువారికి కొత్త సంవత్సరంగా పరిఢమిల్లుతోంది. బ్రహ్మ సృష్టి కార్యానికి శ్రీకారం చుట్టిన అతి పవిత్రమైన రోజు ఉగాది. జీవిత పరమావధిని తెలిపే పండుగ ఉగాదిగా చెప్పవచ్చు. వ్యక్తి జీవితంలో చేదు, తీపిల కలయికగా ఉగాధిని చెబుతారు. జీవితంలో కష్టసుఖాలు, తీపి చేదుల సమ్మేళనంగా ఉగాది ప్రత్యేకంగా పేర్కొంటారు. ఉగాది ప్రతీ ఏటా చైత్ర శుద్ధ పాడ్యమి ఆరంభం రోజున వస్తుంది. అరవై తెలుగు నెలల వసంతం ఉగాది. ఒక్కో ఏటా ఒక్కో నెలల ప్రత్యేకంగా ఉగాదిని పిలుస్తారు. ప్రస్తుత 2025 ఉగాదిని విశ్వావసు నామసంవత్సరంగా ఉగాదిని పిలుస్తాం. ఉగాది రోజున మహిళలు, బాలికలు, పిల్లలు పెందలకడనే లేచి తలంటు స్నానాలాచరించి కొత్త దుస్తులు ధరించి ఇంటి గుమ్మాలకు శుభసూచకంగా మామిడి తోరణాలు కట్టి తెలుగు కొత్త సంవత్సరం కాబట్టి కొత్త మట్టికుండల్లో కొత్త బెల్లం, కొత్త చింతపండు, కొత్తగా కాస్తున్న మామిడి కాయలు, అప్పుడే పూచిన వేపపువ్వు, కారం, ఉప్పుతో కూడిన పచ్చడిని తయారు చేసి ఇంటిల్లిపాది ఆస్వాదిస్తారు. తీపి పిండి వంటలు తయారు చేసుకుని బంధువర్గంతో పాటు కుటుంబ సభ్యులు విందు భోజనాన్ని ఏర్పాటు చేసుకుంటారు. రైతులు తమకు జీవనాధారమైన కాడెద్దుల్ని సర్వాంగ సుందరంగా అలంకరించి వాటికి అత్యంత ప్రీతిపాత్రంగా ఇష్టపడే పంచభక్ష పరమాన్నాలు కాడెద్దులకు పెట్టి కొత్త సంవత్సరం ఉగాదికినాంధి పలుకుతారు. ఈ కొత్త సంవత్సరం ఉగాది రోజున దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, అర్చనలు చేయిస్తారు. సాయంత్రం ఆలయాల ప్రాంగణంలో వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములచే నిర్వహింపబడే పంచాంగ శ్రవణాన్ని విని తమ యొక్క పేర్ల బలాబలాలను బ్రాహ్మణులనుఅడిగి తెల్సుకుంటారు. వారి పేర్ల మీద బలాబలాలను బట్టి భూతల్లికి, పొలాలకు ఆవిటి దినంగా భావించి దుక్కికి పదును పెట్టి వ్యవసాయానికి శ్రీకారం చుడతారు. కొన్ని గ్రామాల్లో రైతులు, గ్రామపెద్దలు ఎద్దుల బండ్లను దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తూ తమ భక్తిప్రపత్తుల్ని చాటుతారు. మహిళలు పంచభక్ష పరమాన్నాలను తమకిష్టమైన గ్రామదేవతలకు నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి తెలుగు కొత్త సంవత్సరంలో తమను చల్లంగా చూడాలని కోరుకుంటారు. దేవాలయాల్లో పంచాంగ శ్రవణాలు, పఠనాలతో పాటు మంచిరోజుగా భావించే ఉగాది రోజున కవి సమ్మేళనాలు నిర్వహిస్తుంటారు.







# ఆకట్టుకున్న కవి సమ్మేళనం

**జడ్చర్ల, మార్చి 29 ప్రభాతవార్త:** జాతీయ పరిషత్ జడ్చర్ల శాఖ జడ్చర్ల పట్టణంలోని ప్రేమ్ రంగా గార్డెన్‌లో జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం ఉగాది పురస్కారాలు కార్యక్రమంలో ఉగాది పురస్కరించుకొని కవి సమ్మేళం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి పొద్దుటూరి ఎల్లారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో జాతీయత వాద కవిత్వ రావాలని అవసరం ఎంతో ఉంది సమాజ హితాన్ని క్షాంక్షించేదే సాహిత్యం రాష్ట్ర మాజీ సంగీత అకాడమీ చైర్మన్ బి. శివకుమార్ మాట్లాడుతూ జడ్చర్ల కవులకు నిలయముగా ఉందన్నారు. సమాజంలో చైతన్య పరచడంలో రచయితలు, కళాకారులు కీలకపాత్ర పోషిస్తున్నా అన్నారు. కార్యక్రమంలో కవులు, కళాకారులు విద్యార్థులు కూడా తమ కవితను వినిపించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవులు యాదగిరి జానకి రాముడు గౌడ్ ప్రముఖ రంగస్థలం కళాకారుడు ఓర్వ నరేష్ గా ఉగాది పురస్కార్ అందజేశారు. కార్యక్రమంలోని జాతీయ సాహిత్య పరిషత్ సభ్యులు అధ్యక్షురాలు పద్మలీల, ప్రధాన కార్యదర్శి కిరణ్ మై, ఉమెన్ తల మహేశ్వర్, కుంచుకూరి బుచ్చలింగం, సాకేత్, ప్రవీణ్, వెంకటరమణాచార్యులు, దత్తు కుమార్, ధారా రాఘవేంద్ర చారి, అయ్యన్న పాలాదిరామ్మోహన్ , భాస్కర్ కృష్ణమోహన్, శీను, అనంత రాములు, అలిన్ సార్, నరసింహులు గౌడ్, గోనెల రాధాకృష్ణ, కాల్వ రామ్‌రెడ్డి, చిగుర్లపల్లి లక్ష్మినారాయణ, రచయితలు, కవులు, కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కవులను సన్మానిస్తున్న దృశ్యం

# గ్రామీణ రహదారులకు మహర్దశ

● రూ.11.44 కోట్లు నిధులు మంజూరు
● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి


ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 29 ప్రభాత వార్త:** వనపర్తి నియోజకవర్గంలోని గ్రామీణ రహదారులకు మహర్దశ రాబోతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్ఎఎం పథకం ద్వారా అత్యవసర నిర్వహణ నిధులు రూ.11 కోట్ల, 44 లక్షలు మంజూరు చేసిందనిఆయన అన్నారు. ఈ రుణాలు మంజూరు చేసినందుకు గాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్చార్జిమంత్రి దామోదర రాజ నర్సింహ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి లకు వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందుకు సంబంధించి పనులు వెంటనే ప్రారంభమవుతాయని, ఆయా గ్రామాల మధ్యన ఈ రహదారుల మర మత్తుతో రవాణా సౌకర్యం మెరుగుపడు తుందని ఎమ్మెల్యే వివరించారు.







# రెట్టింపు వేగంతో సహాయక చర్యలు

● ప్రమాద ప్రదేశం నుండి లోకో ఇంజన్ వెలికితీత
● ఎస్ఎల్‌బిసి, టన్నెల్ లోపల సహాయక చర్యలు ముమ్మరం : ఎస్ఎల్‌బిసి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి



**నాగర్ కర్నూల్ ప్రతినిది, మార్చి 29 ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బిసి టన్నెల్ లోపల సహాయక చర్యలు రెట్టింపు వేగంతో కొనసాగుతున్నాయి. సహాయక బృందాల ఆర్మీ అధికారులు, వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్డీఆర్ఎఫ్ అధికారి కిరణ్ కుమార్, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, జిఎస్ఐ అధికారి పంకజ్ తిరుగున్, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, అన్వి రోబోటిక్స్ ప్రతినిధులు విజయ్, అక్షయ్, జేపీ కంపెనీ ప్రతినిధులలతో ఎస్ఎల్‌బిసి, టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్‌లో ఎస్ఎల్‌బిసి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సహాయక చర్యలలో భాగంగా ప్రతిరోజు నిర్దేశిత లక్ష్యంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు, సహాయక బృందాలు రెట్టింపు వేగంతో సహాయక చర్యలు చేపట్టడంపై, ప్రమాద ప్రదేశం నుండి లోకో ఇంజన్‌ని వెలికితీయడంపై సహాయక బృందాలను ప్రత్యేక అధికారి అభినందిస్తూ, ఇదే స్పూర్తితో సహాయక చర్యలను కొనసాగించాలని సూచించారు. ఎస్ఎల్‌బిసి, టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలలో సహాయక బృందాలు పూర్తిస్థాయిలో నిరంతరం శ్రమిస్తూ, సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నారని, సొరంగంలో ప్రమాదం జరిగిన ప్రదేశంలో మట్టి కింద కూరుకుపోయి వున్న లోకో ట్రైన్ క్యాబిన్లను, లోకో ఇంజన్‌ను వెలికి తీసి, టన్నెల్ బయటకు తీసుకువచ్చినట్లు, లోకో ట్రైన్ ఉన్నటువంటి ప్రదేశంలో మట్టిని తొలగించే పని పూర్తి చేసి, ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు, లోపలి ప్రదేశాలలో క్షుణ్ణంగా, పరిశీలిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నారని వివరించారు. ఈ సహాయక చర్యల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 12 సహాయక బృందాలు సమన్వయంతో, పూర్తి స్థాయిలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాలకు కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానంతో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు, వారికి అవసరమైన వసతులను సమకూరేల చర్యలు చేపట్టినట్లు ఎస్ఎల్‌బిసి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, వివరించారు. ప్రతి రోజూ నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ, మట్టి తవ్వకాలు, స్టీలును తొలగించే ప్రక్రియ సమాంతరంగాజరుగుతున్నట్లు, 4 ఎస్కేవేటర్లు, 2 బాబ్‌క్యాట్లు నిరంతరాయంగా మట్టిని తొలగిస్తూ, కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. మట్టి తవ్వకాలకనుగుణంగా కన్వేయర్‌బెల్ట్‌ను, వెంటిలేషన్ పునరుద్ధరణ పనులనూ చేపడుతున్నట్లు ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి, తెలియజేశారు.









## మండలానికి నూతన సబ్ స్టేషన్లు మంజూరు

### ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నేతలు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

**కోయిలకొండ, మార్చి 29 ప్రభాతవార్త:** కోయిలకొండ మండలానికి నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి నూతనంగా మూడు సబ్ స్టేషన్లు మంజూరు చేయడం జరిగింది. కోయిలకొండ, అంకిళ్ల, రాంపూర్ గ్రామాలకు మూడు సబ్ స్టేషన్లు మంజూరు చేయడంతో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నేతలు శనివారం మండల కేంద్రమైన కోయిలకొండలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. రైతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సబ్ స్టేషన్ల మంజూరుతో లో వోల్టేజ్ సమస్య పూర్తిగా తీరి పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.రవీందర్ ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరికివీడు సత్యపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్ల శేఖర్, ఎం. రామస్వామి, ఎం. రామునాయక్, నక్క వెంకటేష్, కొండ మల్లేష్, సిర్ర నారాయణ, మడుగు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లకు మరో 4 విద్యుత్ 33/11 కెవి సబ్ స్టేషన్లు మంజూరు

### ◆ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి వెల్లడి

**జడ్చర్ల, మార్చి29 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజక వర్గంలో కొత్తగా నాలుగు విద్యుత్ 33/11 కెవి సబ్‌స్టేషన్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. రూ.14.60 కోట్ల వ్యయంతో ఈ కొత్త సబ్ స్టేషన్లను నిర్మించనున్నారని వివరించారు. జడ్చర్ల నియోజకవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 8 కొత్త సబ్ స్టేషన్లను మంజూరు చేయడం జరిగిందని శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో గుర్తు చేశారు. ఇది కాకుండా ఇప్పుడు అదనంగా మరో 4సబ్ స్టేషన్లను ఇప్పుడు మంజూరు చేశారని తెలిపారు. జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి, ఆలూరు గ్రామాలతో పాటు జడ్చర్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతానికి ఒక సబ్ స్టేషన్ మంజూరు అయిందన్నారు. ఇది కాకుండా మిడ్జిల్ మండలంలోని రాణిపేటకు మరో సబ్ స్టేషన్ మంజూరు కావడం జరిగిందని వివరించారు. ఈ సబ్ స్టేషన్లలోగొల్లపల్లి సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.53 కోట్లు, ఆలూరు సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.86 కోట్లు, జడ్చర్ల పట్టణంలో నిర్మించే సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.54 కోట్లు, రాణి పేట సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.67 కోట్లు చొప్పున మొత్తం రూ.14.60 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ కొత్తసబ్ స్టేషన్ల నిర్మాణంతో విద్యుత్ సరఫరా మరింత మెరుగు పడుతుందని చెప్పారు. గతంలోమంజూరు అయిన 8సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలు కూడా సకాలంలో పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి ఆదేశించారు.

## తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ కల్చరల్ సెక్రెటరీగా ఎన్నికైన పసుపుల రాములు



పసుపుల రాములును అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

**తెలకపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన హైకోర్టు అడ్వకేట్ పసుపుల రాములు ఇటీవల తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో స్పోర్ట్స్ కల్చరల్ సెక్రెటరీగా ఎన్నికైనందున నాగర్ కర్నూల్ మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి అభినందించారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాది వృత్తిలో ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశీర్వదించారు. ఈ ఎన్నికకు సంబంధించి ముగ్గురు అభ్యర్థులు పోటి చేయగా మొత్తం 6,191 ఓట్లకు గాను 3785 ఓట్లు పోల్ కాగా సమీప అభ్యర్థిపై 198 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు తెలిపారు. పసుపుల రాము 2015 నుంచి హైకోర్టులో న్యాయవాదిగా సేవలందిస్తూ గత ప్రభుత్వంలో 2022 సంవత్సరం సెప్టెంబర్ నుంచి 2024 ఫిబ్రవరి వరకు ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఎ.జి.పి)గా రెవిన్యూ సోషల్ వెల్ఫేర్ భాగాలకు ప్రభుత్వ తరఫున విధులు నిర్వహించారు. అతిపెద్ద బార్ అసోసియేషన్‌కు తమ ప్రాంత బిడ్డ ఎన్నికైనందుకు మిత్రబృందం, మండల ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నరేందర్ రెడ్డి, హైకోర్ట్ అడ్వకేట్ సామల ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

**గద్వాల, మార్చి 29 ప్రభాతవార్త:** జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎంజి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామాలలో జరుగుచున్న సీసీ రోడ్ల పనులలో నాణ్యత లేకుండా పనులు జరుగుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావుకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. శనివారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నాణ్యత లేనిరోడ్లపై అదనపు కలెక్టర్ నర్సింగరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు టి.రామాంజనేయులు మాట్లాడుతూ ఎజి.ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతను విస్మరిస్తున్నారన్నారు. నిధులు ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తూ నాసిరకం పనులతో రోడ్లు వేశారని ఆరోపించారు. పనులను దగ్గరుండి పర్యవేక్షించాల్సిన అధికారులు చూసీ, చూడనట్లు వ్యవహరిస్తుండటంతో పనుల్లో నాణ్యత ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. సీసీ రోడ్లు నాణ్యత లేకుండా డస్ట్ తో కట్టడం వలన 30 ఏళ్లు ఉండాల్సిన రోడ్డు రెండు మూడు నెలలకె బీటలు వారుతున్నాయన్నారు. క్యూరింగ్ సరిగ్గా చేయడం లేదని ,నామినేషన్ వేయకుండా సొంత కార్యకర్తలకు ఇవ్వడంతో, 6 ఇంచులు వేయాల్సిన కాంక్రీట్, 4 ఇంచులు వేయడంతో రోడ్డులు నాణ్యత లేవని పేర్కొన్నారు. అధికారులు స్పందించి నిధులుదుర్వినియోగం కాకుండా నాణ్యమైన పనులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లామాజీ అధ్యక్షుడు రామచంద్రరెడ్డి, ఉపాధ్యక్షుడు కేకేరెడ్డి, మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,శ్రీపాదరెడ్డి, శ్రీనివాసులు, జగదీష్‌రెడ్డి, బిజెపి నాయకులు తిరుమల్, అబ్దుల్ ,పసుల రామకృష్ణ, లక్ష్మన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## రావులపల్లె ప్రాథమిక పాఠశాలలో ఉగాది వేడుకలు

### -పిల్లలకు షడ్రుచుల ఉగాది పచ్చడిని పంపిణీ చేసిన ఉపాధ్యాయులు



ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు

**భూత్పూర్, మార్చి 29,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం రావులపల్లె గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉగాది పండుగను పురస్కరించుకుని ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బాల్ రెడ్డి, ఉపాధ్యాయుడు పద్మనాభుడు చిన్నారులకు షడ్రుచుల ఉగాది పచ్చడి, భక్షాలను పంచిపెట్టి ఉగాధి విశిష్టతను చిన్నారులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికి దేశసాంప్రదాయ పండుగలు,జాతీయ పండుగల విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు వివరించడంతో పాటు వాటి యొక్క ప్రత్యేకతలు,ప్రాముఖ్యతల గురించి ఎప్పటికప్పుడు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం,ఉపాధ్యాయులు చేపడుతున్న కార్యక్రమాల పట్ల గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయుల్ని అభినందిస్తున్నారు.

## పాగుంట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



**గద్వాల, మార్చి 29 ప్రభాతవార్త :** రమ్య ఇండస్ట్రీ అధినేత, కాంగ్రెస్ నాయకులు బండ్ల రాజశేఖర్‌రెడ్డి అమావాస్య సందర్భంగా అన్నదానం చేశారు. కేటి దొడ్డి మండలంలోని శనివారం అమావాస్య సందర్భంగా పాగుంట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బండ్ల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు శ్రీశ్రీశ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేస్తానని శనివారం అమావాస్య సందర్భంగా దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశానని తెలిపారు. అదేవిధంగా భక్తులకు 3000లడ్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. శ్రీశ్రీశ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలందరికీ, రైతన్నలకు 2025 ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. రైతన్నలు ఈ ఏడాది పంటలు బాగా పండించి రైతన్న కుటుంబాల్లో ఆనందం నింపాలని శ్రీశ్రీశ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రైతన్న కుటుంబాలపై ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.

## ప్రారంభమైన ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు



స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి

**కోయిలకొండ, మార్చి 29 ప్రభాతవార్త :** మండలంలోని మోదీ పూర్ గ్రామంలో స్వయంభుగా వెలసిన ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు, జల్ది బిందె మహా ఉత్సవ కార్యక్రమంలో నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉగాది పర్వదినం కంటే ముందు వచ్చే ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలను తిలకించడానికి మండలం నుంచే కాకుండా ఇతర గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి రవీందర్ ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్యపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్ల శేఖర్, ఎం. రామస్వామి, మోదిపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని రమేష్‌ముదిరాజ్, బోయినీబుగ్గయ్య,సత్యనారాయణ, శ్రీనివాసులు, ఆంజనేయులు, కావలి రామకృష్ణ, శేఖర్, బోయిని రామకృష్ణ, బాల్‌రాజ్, శేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ◆ దేవరకద్ర ఎమ్మెల్యే జీ. మధుసూధన్‌రెడ్డి ◆ రైతులకు స్ప్రింకర్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్



భూత్పూర్‌లో రైతులకు స్ప్రింకర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్, మార్చి 29,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలంలోని 54మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో మంజూరు చేసిన 54 స్ప్రింకర్లను దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని శ్రీమునిరంగ స్వామి ఆలయ ప్రాంగణంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం సబ్సిడీతో పంపిణీ చేస్తున్న స్ప్రింకర్ల సహాయంతో తక్కువ నీటి పరిమాణంతో ఎక్కువ సాగుదిగుబడి సాధించాలని అన్నారు. బిందు సేద్యం(డ్రిప్ ఇరిగేషన్) పద్ధతిన ఆరుతడి పంటలు,పండ్లతోటలు విరివిగా సాగు చేసి అధిక దిగుబడులతో ప్రయోజనం పొందవచ్చన్నారు. రాష్ట్రం లోని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని చెప్పారు. ఆరు గ్యారంటీల అమలు దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగే స్తోందన్నారు. ఇప్పటికే ఆరుగ్యారంటీలు అమలు జరుగుతున్నాయన్నారు. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి కదిరే శేఖర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి మొల్గర నర్సింహులు, భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఆగిరిరవి, మండల మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు మొల్గర నర్సింహ్మారెడ్డి, బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి ఇతర నాయకులు టీవీరెడ్డి, రాంరెడ్డి, మొల్గర వెంకటేష్, కిట్టురెడ్డి, తమన్నగౌడ్, కోరె పవన్, శివరాములు, మంగళి వెంకటనారాయణ, సంజీవరెడ్డి, ఆనంద్, బజార్ పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనంపై అవగాహన సదస్సు

### ◆ పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు : ఏఎస్ఐ జనార్ధన్, ఆర్ఐ గాయత్రి



మాట్లాడతున్న ఏఎస్ఐ జనార్ధన్

**నవాబుపేట, మార్చి29 ప్రభాతవార్త:** సమాజంలో అంటరానితనంతో ఎవరి హక్కులకూ భంగం కల్గించొద్దని ఏఎస్ఐ జనార్ధన్, ఆర్ఐ గాయత్రి అన్నారు. పౌర హక్కులకు సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కల్గించొద్దని శనివారం మండల పరిధిలోని కారుకొండ గ్రామపంచాయతీలో పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదర భావంతో మెలగాలని సూచించారు. పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు అన్నారు. బడి,గుడి అందరికీసమానమేనని అన్నారు. కులమతాలకుఅతీతంగా కలిసిఉంటేనే పౌరహక్కులనుసమానంగా అందరూ అనుభవిస్తారని అన్నారు. సమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. దళితులు రాజకీయంగా, ఆర్థికంగాఎదిగేందుకు తోటి వారు సహకరించాలన్నారు. అన్ని గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవాన్ని జరుపుకొని ప్రజల్లో చైతన్యం తేవాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరా రు. కార్యక్రమంలో మండల అధికారులు ఆర్ఐ గాయత్రి, పోలీసు అధికారి ఏఎస్ఐ జనార్ధన్, గ్రామ ప్రజా ప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో టిడిపిని బలోపేతం చేస్తాం

### ● దేవరకద్ర నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ డి.జనార్ధన్



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టిడిపి నేతలు

**చిన్న చింతకుంట, మార్చి 29 ప్రభాతవార్త:** గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని దేవరకద్ర నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డి.జనార్ధన్ తెలిపారు. శనివారం 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పార్టీ జెండాను ఎగరవేసి ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికై అంకితభావంతో పనిచేసిన పార్టీ టిడిపిఒక్కటేనని ఆయన తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే టిడిపిలో యువత చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం, నరేష్ కుమార్, రవి, గంజి కాంతయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నారాయణపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:** తెలుగు దేశం పార్టీ 44వఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు, దామరగిద్ద తదితర గ్రామాల్లో ఆపార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పళ్ళ వీధిలో టిడిపి జెండా ఆవిష్కరణతోపాటు పేదలకు పండ్లు పంపిణి చేశారు. సరాఫ్ బజార్ బాలాజీ మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దామరగిద్దలో స్వర్గీయ ఎన్.టి రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. కేక్ కట్ స్వీట్లు పంపిణిచేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ నాయకులు ఓం ప్రకాష్, రాములు యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అన్ని రంగాల్లో ఆదుకున్న ఘనత ఎన్టీ రామారావుకి దక్కిందన్నారు. ఎన్టీ రామారావు నిరుపేదలకు చేసిన సంక్షేమపథకాలు, సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జహిర్ అహ్మద్, యాబన్న చౌదరి, వద్ది నారాయణ, భీమన్న వద్ది, నారాయణ, పెంటయ్య,గోపాల్ యాదవ్, తిమ్మారెడ్డి, మొగులప్ప,వీరన్నగౌడ్,నందు,వెంకటప్ప, నారాయణ కనకప్ప, బుగ్గప్ప, అంజప్ప, నరసప్ప, రాములు, కిష్టప్ప లక్ష్మప్ప, సత్యనారాయణతో బాటు తదితరులు ఉన్నారు.




## టీయూడబ్ల్యూజే(ఐజెయు) భూత్పూర్ అధ్యక్షుడు వెంకటయ్యను సన్మానించిన ఎమ్మెల్యే



జర్నలిస్టు యూనియన్ భూత్పూర్ శాఖ అధ్యక్షుడు గోడుగు వెంకటయ్యను శాలువతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్, మార్చి 29,ప్రభాతవార్త :** ఇండియన్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు(ఐజెయు)అనుబంధమైన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(టీయూడబ్ల్యూజే) ఎన్నికలు ఇటీవల భూత్పూర్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగాయి. యూనియన్ భూత్పూర్ అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయుడు,ప్రస్తుతవార్త రిపోర్టర్ గొడుగు వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) భూత్పూర్ పర్యటనకు సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ జర్నలిస్టు యూనియన్ భూత్పూర్‌శాఖ నూతన అధ్యక్షుడు గొడుగు వెంకటయ్యను శాలువతో సత్కరించి అభినందించారు. నూతన కమిటీ ప్రధాన కార్యదర్శి అర్వ విజయ్‌కుమార్, కోశాధికారి ముడావత్ శంకర్‌నాయక్‌లను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటిభూపతిరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియానాయక్, ఎస్సీ సెల్‌అధ్యక్షుడు నర్సింహులుతో పాటు నాయకులుబోరింగ్ నర్సింహులు, గడ్డంఎల్లప్ప, వడ్డె శ్రీనివాసులు, టీవీరెడ్డి, దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొరటికల్ మార్గంలో బిటి పరిచారు.. సైడులో మట్టి పోయడం మరిచారు!



కంసాని పల్లి నుంచి కొరటికల్ మార్గంలో బిటి రోడ్డుకు ఇరువైపుల గోతులు

**ఉప్పునుంతల, మార్చి 29 ప్రభాతవార్త:** మండలంలోని శాండ్ క్వారీ రోడ్ నుంచి కొరటికల్ వరకు పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.2 కోట్ల 70 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు 3 కిలోమీటర్ల వరకు పరిచారు. సైడ్‌లో మట్టి పోయడం మరిచారు. దీంతో గ్రామ వాసులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత శాఖ అధికార నిర్లక్ష్యమా కాంట్రాక్టర్ అలసత్వమా రోడ్డు వేసి నెలలు గడుస్తున్నా బీటికి ఇరువైపులా మట్టి పోయడం మర్చిపోయారు. వాహనాలు ఎదురెదురుగా వస్తే ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటా మని కొరటికల్ గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ అధికారులు చొరవ తీసుకొని సదరు కాంట్రాక్టర్‌తో మట్టిపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

## రాజన్న యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**బాలానగర్, మార్చి29 ప్రభాతవార్త:** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కాంగ్రెస్ పార్టీబాలానగర్ మండల సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి (రాజు) రాజన్న యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ అశ్విని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, ప్రజల దాహార్తిని తీర్చాలనే ఆలోచన స్ఫూర్తిదాయకమన్నారు. చలివేంద్రాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో అనిల్ కుమార్‌రెడ్డి, కేఎస్ఆర్ వెంకట్‌రెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, రాజన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగి మృతి..

### నివాళులర్పించిన రెవెన్యూ ఉద్యోగులు

**చిన్న చింతకుంట, మార్చి29 ప్రభాతవార్త:** తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గంగాధర్ గత పది రోజుల క్రితం విధులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా కింద పడిపోవడంతో వెంటనే రెవెన్యూ అధికారులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స నిర్వహించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గంగాధర్‌ను వారి కుటుంబ సభ్యులు తమ సొంత జిల్లా అయిన నిజామాబాద్ కు తీసుకువెళ్లి అక్కడ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సనిర్వహిస్తుండగా శుక్రవారం మృతి చెందారు. ఈ మరణ వార్త మండల తహసిల్దార్ ఉద్యోగులకు సమాచారం రాగా శనివారం మండల తహసిల్దార్ కార్యాలయంలో గంగాధర్ చిత్రపటానికి పూలమాల వేసిఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్‌ఎల్లన్న, ఉప తహసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ అమీర్, రికార్డ్ అసిస్టెంట్ నరసయ్య, జూనియర్ అసిస్టెంట్లు వనజ, రాములు, దేశన్న, శివ, కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**ఉప్పునుంతల, మార్చి 29 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్ అన్నారు. శనివారం మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ కోర్టును ఆయన చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, ఐకమత్యం, ఉత్సాహం పెంపొందిస్తుందని ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలని పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని ఆటల పోటీల్లో ఉత్సాహం చూపాలని ఆయన అన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తైబజార్ వేలం వాయిదా

**ఆత్మకూరు, మార్చి 29 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో శనివారం నిర్వహించాల్సిన తై బజార్ వేలం వైదా వేసినట్లుగా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ విలేకరులకు తెలిపారు. తై బజార్ వేలానికి సంబంధించి ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రానందున ఏప్రిల్ 9వ తేదీకి తైబజార్ వేలాన్నివాయిదా వేసినట్లుగా ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన వారు 30 వేల రూపాయలు డిడి చెల్లించి పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ వివరించారు.

## మునిరంగస్వామి నాటక ప్రదర్శనకు విరాళం అందజేత

**రాజాపూర్, మార్చి 29 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో మూడు రోజులుగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఆదిచింతల ముని రంగస్వామి స్టేజి నాటక ప్రదర్శనకు కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల యువ నాయకులు పోలేపల్లి నరేష్ తన ఉధారతను చాటుకుని రూ.10,116 విరాళం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కనుమరుగవుతున్న స్టేజి నాటక ప్రదర్శనలకు తిరిగి పూర్వ వైభవం తీసుకు రావాలనే ఉద్దేశ్యంతోనే నాటక ప్రదర్శన నిర్వాహకులు అడిగిన వెంబడే రూ.10,116 నగదును తనవంతుగా విరాళం అందజేసినట్లు పోలేపల్లి నరేష్ తెలిపారు. విరాళం అందజేయడం పట్ల ముని రంగస్వామి స్టేజి నాటక ప్రదర్శన నిర్వాహకులు పోలేపల్లి నరేష్‌ను ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మల్దకల్‌లో తైబజారు వేలం పాట

**మల్దకల్, మార్చి 29 ప్రభాతవార్త:** శనివారం ఉదయం 10:30 గంటలకు మల్దకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి రాజశేఖర్ సమక్షంలో గ్రామం వార సంత 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను తై బజారు వేలం పాట నిర్వహించడం జరిగింది. ఇందులో కంసాలి వీరన్న, వడ్డే చిన్న ఆంజనేయులు ఇద్దరు వ్యక్తులు పోటీపడి, వడ్డే చిన్న ఆంజనేయులు 4,13,266/- రూపాయలకు వేలం పాట దక్కించుకోవడం జరిగింది. ఈ వేలం పాటలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రశంసా పత్రాలు అందజేసిన రిటైర్డ్ జడ్జి

**నారాయణపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:** మహిళలు సమాజ సేవతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని రిటైర్డ్ జడ్జ్ హిందూమతి ప్రొఫెసర్ సురేఖఅన్నారు. శనివారం హైదరాబాద్ సంకల్ప ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జేయన్‌టియూ కళాశాలలో నారాయణ పేట్ జిల్లా కేంద్రానికి చెందిన రోహిణి లాహోటి, మెకానిజంలో, బి. పద్మ సమాజిక సేవలో, బాలమణి చేనేత రంగంలో, వీరు అందజేస్తున్న సేవలకు గుర్తించి శాలువ పుష్పగుచ్ఛం జ్ఞాపిక సత్కరించి ప్రసంశ పత్రం అందించారు. అనంతరం రిటైర్డ్‌జడ్జ్ ఇందుమతి ప్రొఫెసర్ సురేఖ మాట్లాడుతూ మహిళలు సమాజ సేవతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని స్వశక్తితో స్వయం ఉపాధితో ఎదగాలని సమాజ సేవకు ఆదర్శం కావాలన్నారు. స్వశక్తితో ముందుకు సాగుతున్న పేట మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంకల్ప ఫౌండేషన్ సభ్యులతోపాటు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలి

### డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని డీఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు. విశ్వ వసునామ సంవత్సరం ఉగాది అమావాస్యను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని 9వ వార్డు కర్రెమ్మ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు తీర్థ ప్రసాద వితరణ అందజేశారు. యువకులు పెద్ద ఎత్తున చేరుకొని అమ్మవారికి పుష్పాభిషేకం, పంచామృత అభిషేకం, కుంకుమార్చన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆధ్వర్యంలో డిఎస్పిని శాలువాతో సన్మానించారు. అన్నదాన కార్యక్రమంలో వార్డు యువకులు, పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## హైకోర్టు జస్టిస్‌కు ఘన స్వాగతం



హైకోర్టు జస్టిస్ శ్రీదేవికి బొకే అందజేస్తున్న మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 29 ప్రభాతవార్త:** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి శనివారం మహబూబ్ నగర్‌కు విచ్చేసిన సందర్భంగా అర్అండ్‌బి అతిథి గృహంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.పాపి రెడ్డి,అదనపు జిల్లా న్యాయ మూర్తి కె.కల్యాణ్ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ డి.జానకి, స్థానిక సంస్థల అదనపు శివేంద్ర ప్రతాప్‌లు పుష్ప గుచ్చం అంద చేసి స్వాగతం పలికారు. జిల్లా కోర్టులో డిజిటలై జేషన్ ఆఫ్ రికార్డ్ సెంటర్‌ను రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ప్రారంభించారు. అనంతరం న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించారు.

## యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు

**బిజినపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:** యువత డ్రగ్స్‌కు బానిస కావద్దని, మత్తు పదార్థాలు సేవించడంలో దూరంగా ఉండాలని ప్రిన్సిపాల్ డా. పి. రాములు అన్నారు. పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డ్రగ్స్ గురించి వాటిని వాడితే వచ్చే పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవాల వాడకం నిషేధానికి కట్టుబడి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ కో ఆర్డినేటర్ శివ దొడ్ల,సభ్యులు డా.నాగరాజు, డా.స్వప్న, వైస్ ప్రిన్సిపల్ డా. పద్మజ, లైబ్రేరియన్ డా. వర్కాల శ్రీనివాస్, అధ్యాపకులు డా.సుష్మ, డా.రాధాకుమారి, డా.నాగలింగం, వెంకటేష్, యాదగిరి, మనోజ్, ప్రవళిత, రమ్య, ప్రకాష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ఘనంగా సాంప్రదాయ దినోత్సవం



సాంప్రదాయ దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు అధ్యాపకులు

**బిజినేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :** కళాశాల జీవితంలో జరుపుకునే దినోత్సవాలు ప్రతి విద్యార్థికి ఎల్లప్పుడూ చాలా ప్రత్యేకమైన జ్ఞాపకాలు అని కళాశాల ప్రిన్సిపల్ డా. పి రాములు అన్నారు. పాలెంలో గల శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(ఎ)లో శనివారం సాంప్రదాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ రాములు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తమ సంస్కృతి, సాంప్రదాయాల గురించి అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. పద్మజ, అధ్యాపకులు డా. నాగరాజు, డా. సుష్మ, డా.శివ, డా.రాధా కుమారి, డా.స్వప్న, డా.నాగలింగం, వెంకటేష్, ప్రవళిత,రమ్య, యాదగిరి, మనోజ్ కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఎప్పటికి ప్రజల గుండెలో ఉంటుంది

■ టీటీడిపి రాష్ట్ర కార్యదర్శి రామన్‌గౌడ్



**పెబ్బేరు, మార్చి 29 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెబ్బేరు శుభాష్ సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం ఎప్పటికీ తెలుగుప్రజలహృదయాల్లో సుస్థిరంగా ఉంటుందనీ తెలుగు దేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ అన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విలక్షణత, విభిన్నత, వినూత్నత తెలుగుదేశం పార్టీ సొంతం ఆ లక్షణాలే పార్టీని తెలుగుజాతి మనసుల్లో నిలిపాయని అన్నారు. తెలుగు ప్రజల ఆరాధ్య దైవంస్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ ఏర్పాటు ప్రకటన చేసిన ముహూర్తబలం, వేళావిశేషం చాలా గొప్పవి పేద, బడుగు, బలహీన వర్గాల స్వేచ్ఛ, సమానత్వం, ఆర్థికపురోభివృద్ధి కోసం ఆ మహానీయుడు పాటుపడ్డారు. ఎన్టీఆర్ అనంతరం పార్టీపగ్గాలు చేపట్టిన చంద్రబాబు తెలుగుదేశం ఖ్యాతిని ఖండాంతరాల్లో ఇనుమడింప చేశారు. తెలుగువారి శక్తియుక్తులను ప్రపంచానికి పరిచయం చేసిన దార్శనికుడిగా, తెలుగుమహిళల ఆర్థిక క్రమశిక్షణను, ఓర్పు నేర్పులతో కూడిన వారి నిర్వహణా సామర్థ్యాలను డ్వాక్రాసంఘాల రూపంలో బహిర్గత పరిచిన గొప్ప నాయకుడిగా చంద్రబాబు నిలిచారు. ఆయన అనుభవం ఆలోచనలే ప్రజల ఆశలు ఆకాంక్షల సాకారం దిశగా ముందుకు నడుపుతున్నాయనడం అతిశయోక్తి కాదు. పార్టీకి వెన్నెముక అయిన కార్యకర్తల సంక్షేమం, సంతోషం కోసం నారాలోకేశ్ చేస్తున్న కృషి మాటల్లో చెప్పలేం తెలుగుదేశంకుటుంబ సభ్యుడిగాఎన్నోఏళ్లుగా ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నందుకు గర్విస్తున్నా. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సితార వెంకటేష్, వాకిటి బాలరాజ్, కే.రాఘవందర్ గౌడ్, డా.బాషా, ఎల్లగౌడ్ రాజుశెట్టి, జానీ, పరుశురాం,రవి, రాజు,అశోక్,తిరుమలేష్,ఖాయమ్ మేస్త్రి శ్రీను,బాలకృషఅభిమాన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



ఎల్‌ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి

**మూసాపేట్, మార్చి 29 ప్రభాతవార్త:** మండలంలోని చక్రపూర్ గ్రామానికి ఉప్పరి జగదీష్ కుమారుడు శివప్రసాద్ 15 సం॥ న్యూరో సంబంధిత ఆపరేషన్ కొరకు నిమ్స్ ఆస్పత్రికి సీఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల, 50 వేల రూపాయల ఎల్‌ఓసిని వారి కుటుంబ సభ్యులకు శనివారం దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యేజి.మధుసూధన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా బాధ్యుని తండ్రి మాట్లాడుతూ లక్షలలో హాస్పటల్ ఖర్చులు పెట్టి మా కుటుంబం నడవలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఎల్‌ఓసి అందజేసి మాకు అండగా నిలిచినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గూరవకొండ ఆంజనేయులు, ఉప్పరి రమేష్ ,కుర్వా శ్రీశైలం, ఎల్లపు మొగలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



మాట్లాడుతున్న తహసీల్దార్

**కృష్ణ, మార్చి 29 ప్రభాతవార్త:** సమాజం లో ఎవరి హక్కులకు భంగం కల్గించొద్దని మండల తహసిల్దార్ బి. వెంకటేష్ అన్నారు. శనివారం మండలం లోని ఆలంపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. పౌరహక్కులకు భంగం కలిగించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలిం చాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సురేంద్రబాబు మాట్లాడుతూ, గుడి, బడి అందరికీ సమానమేనని, వాటిల్లోకి ఎవరైనా పోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఐ అమర్నాథ్‌రెడ్డి, డీలర్స్ శివరాజ్, మారెప్ప, శివప్ప, గౌరప్ప, సకిరప్ప, వెంకటేష్, తేజ, సురేష్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

**మహబూబ్‌నగర్, మార్చి 29 ప్రభాతవార్త:** ఎంవిఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఏఐఎస్ఏఎస్ 2025 అనే జాతీయ సదస్సు బ్రోచర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సదస్సు 2025 ఏప్రిల్ 25,26 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డా.కె. పద్మావతి బ్రోచర్‌ను ఆవిష్కరించి ,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డా.సాంబశివ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సంచాలకులుగా వ్యవహరిస్తున్నారు. తి॥శీతిళీ 2025 ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ మిశ్రమ విధానంలో నిర్వహించబడనుందన్నారు. తద్వారా జాతీయ స్థాయిలో పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు విశేషంగా పాల్గొనే అవకాశాన్ని పొందుతారనీ కృత్రిమ మేధస్సు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ రంగాలలో పరిశోధనకు తోడ్పడుతూ, సుస్థిర వ్యవసాయ పద్ధతులు సమాజాభివృద్ధి అంశాలపై దృష్టి కేంద్రీకరించేందుకు ఈ సదస్సు ఒక ముఖ్యమైన వేదికగా నిలవనుందన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో ప్రజాసేవ చేయాలి

■ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



బక్షి శ్రీకాంత రావు దంపతులను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే భాగ్యం అందరికీ దక్కదని, అలాంటి అవకాశాన్ని పొందిన ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో ప్రజాసేవ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జిల్లా రెవెన్యూ విభాగంలో ప్రస్తుతం ఐ సెక్షన్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నాయబ్ తహసిల్దార్ బక్షి శ్రీకాంత రావు ఉద్యోగ విరమణ సందర్భంగా దంపతులకి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య సహా శ్రీకాంతరావు కుటుంబసభ్యులు, సన్నిహితులు,సహోద్యోగులు హాజరయ్యారు. ఉద్యోగ విరమణ సందర్భంగా శ్రీకాంత్ రావుని కలెక్టర్, అదనపు కలెక్టర్ల తోపాటు, సన్నిహితులు, సహోద్యోగులు శాలువాలతో సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే అదృష్టం అందరికి ఉండదని, ఆ అవకాశం దక్కిన వారు దాన్ని సద్వినియోగం చేసుకొని సేవ చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందుతున్న శ్రీకాంతరావు తనఉద్యోగాన్ని క్రమశిక్షణ, నిబద్ధత, అంకిత భావంతో నిర్వర్తించారన్నారు. శ్రీకాంత రావు నుండి వచ్చే ఫైల్ ఏదైనా తెలుగు భాషలో చాలా స్పష్టంగా ఉంటుందని, చాలా మంచి నైపుణ్యత, అనుభవం కలిగిన ఉద్యోగి అని కొనియాడారు. శ్రీకాంతరావు ఉద్యోగ విరమణ తర్వాత తన తదుపరి జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ శ్రీకాంత రావు చాలా మృదుస్వభావి అని,పనిని ఎంతో పద్ధతిగా చేస్తారని చెప్పారు. ఆయనకు అన్ని విషయాల పైన అవగాహన ఉందని అన్నారు. ప్రజావాణి అర్జీలను పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య మాట్లాడుతూ శ్రీకాంత రావు సమయపాలన కలిగిన వ్యక్తి అని, ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. వీరితోపాటు కార్యక్రమానికి విచ్చేసిన వారంతా శ్రీకాంత్ రావు విధుల్లో భాగంగా చేసిన ప్రజాసేవ గురించి కొనియాడారు. కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్,వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రావు సన్నిహితులు, పాత్రికేయులు, సహోద్యోగులు, రెవెన్యూ ఉద్యోగులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి



సింగంపేట గ్రామంలో సిసి రోడ్ల పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

**అమరచింత, మార్చి 29 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కేజీ మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం అమరచింత మండలంలోని సింగంపేట గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణానికి పూజలు నిర్వహించి సిసి రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమరచింత మండలంలోని ప్రతి గ్రామంలో సిసి రోడ్ల పనులను చేపట్టామని ఆయనఅన్నారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్‌వాకిటి శ్రీహరి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన అన్నారు. ఆయా గ్రామాలలో జరుగుతున్న సిసి రోడ్ల పనులను కాంట్రాక్టర్లు నాణ్యతగా పాటించాలని ఆయన వారిని కోరారు. గ్రామాల అభివృద్ధికి పార్టీలకతీతంగా సహకరించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను హారులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింలు గౌడ్, బాలయ్య, రఫిక్, రాకేష్ గౌడ్, హరీష్ నాయక్, వెంకటేష్, రంగన్న, సామ్సన్, కొండన్న, భీమన్న, వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడే ఉద్యోగులకు గౌరవం



ఆర్ఐ భీమ్‌సేన్ రావును సన్మానిస్తున్న దృశ్యం

**ఇటిక్యాల, మార్చి 29 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడు మంచి గౌరవం లభిస్తుందని అలాగే రెవిన్యూ శాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగి ఎంతో ఒత్తిడి ఉన్న సమస్యల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు సమయానికి సేవలు అందించినప్పుడు ఇంకా గుర్తుపెట్టుకుంటారని ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని తహసిల్దార్ వీరభద్రప్ప అన్నారు. శనివారం ఇటిక్యాల తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేసిన భీమ్‌సేన్ రావు నేడు ఉద్యోగ పదవి విరమణ సందర్భంగా ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తహసిల్దార్ వీరభద్రప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ తహసిల్దార్ నందిని. గోపాల్‌పేట తహసిల్దార్ సుభాష్ నాయుడు, గద్వాల డిప్యూటీ తహసిల్దార్ అజిత్ కుమార్, ఎర్రవల్లి మండల ఆర్ఐలు నరేష్, శ్రీనివాసులు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మనోహర్, ఆర్ఐ మదన్ మోహన్ జిల్లాలోని ఆయా మండలాల రెవిన్యూ శాఖ అధికారులు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వీరభద్రప్ప మాట్లాడుతూరెవిన్యూ శాఖలో ఉద్యోగిగా పనిచేయాలంటే ఎంతో ఒత్తిడి ఉంటుందని ప్రభుత్వంలో అన్ని శాఖలకు సమన్వయంగా రెవెన్యూ శాఖ వ్యవహరిస్తుందని ప్రజలకు కావలసిన పనులు సకాలంలో చేసినట్లయితే ప్రజలు ఎంతో కాలం గుర్తించుకుంటారన్నారు. రెవిన్యూ శాఖలో చట్టాలపై ఉద్యోగులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పదవి విరమణ చేస్తున్నా ఉద్యోగి భీమ్ సేన్ రావు 42 ఏళ్ల క్రితం పట్వారి వ్యవస్థలో ఉద్యోగి గా బాధ్యతలు చేపట్టి 42 ఏళ్ల పాటు ప్రజలకు మంచి సేవలు అందించి మచ్చలేని ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నారని ఇటిక్యాల లో 17 నెలల పాటు కూడా ప్రజలకు మంచి సేవలు అందించారని గుర్తు చేశారు. అలాగే తాహ సిల్దార్ సుభాష్ నాయుడు. డిప్యూటీ తాహసిల్దార్లు నందిని. అజిత్ కుమార్ మాట్లాడుతూ రెవిన్యూ శాఖలో 42 ఏళ్లపాటు ఉద్యోగిగా బాధ్యతలు చేపట్టి ఎక్కడ పనిచేసిన ప్రజలకు ఎంతో సేవ చేయాలనే తపన వారిలో ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ పదవి విరమణ పొందిన ఆర్ ఐ భీమ్ సేన్ రావు మాట్లాడుతూ 42 ఏళ్ల పాటు ప్రభుత్వ ఉద్యోగిగా తాను పనిచేశానని ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను పనిచేయడం పట్ల సంతృప్తిగా ఉందన్నారు. అనంతరం వారిని ఇటిక్యాల తహసిల్దార్ వీరభద్రప్ప. డిప్యూటీ తాహసిల్దార్ నందిని. కార్యాలయ సిబ్బంది శాలువా పూలమాలతోఘనంగా సన్మానించి జ్ఞాపికగా బహుమతిని బహుకరించారు. అలాగే మండల డీలర్లు, ఎర్రవల్లి మండల ఆర్ఐలు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మదన్ మోహన్, నగేష్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వెంకటనారాయణ, డీలర్లు యుగంధర్ రెడ్డి, గజేంద్ర రెడ్డి, ఆయా గ్రామాల డీలర్లు, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మున్సిపాలిటీ ఉద్యోగి మృతి

**భూత్పూర్,మార్చి 29,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఓ మున్సిపాలిటీ ఉద్యోగి మృతి చెందిన విషాదకర సంఘటన శనివారం ఉదయం భూత్పూర్ మండలం అన్నాసాగర్ శివారులోని తాటికొండ స్టేజి జాతీయ రహదారి-44పై జరిగింది. భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ కథనం ప్రకారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో పబ్లిక్ హెల్త్ వర్క్స్ మోటార్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న ఎన్నెం సత్తయ్య(61) అమావాస్య కారణంగా శనివారం ఉదయం మూసాపేట మండలం కందూర్‌లో వెలసిన శ్రీరామలింగేశ్వరస్వామి దర్శనం కోసం తన స్కూటీ పెప్‌పై బయలుదేరి అన్నాసాగర్‌కు సమీపంలో తాటికొండ స్టేజీ జాతీయ రహదారిపై వెనకవైపు వేగంగా వస్తున్న కారు ఢీకొట్టింది.దీంతో సత్తయ్యతలకు బలమైన గాయాలై తీవ్ర రక్తగాయాలతోఅక్కడికక్కడే మృతిచెందాడు.మృతుని కుమారుడు ఎన్నెం మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## కేంద్రానిది ప్రజా వ్యతిరేక బడ్జెట్

● సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి

**మక్తల్, మార్చి 29 ప్రభాతవార్త:** ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, బడ్జెట్‌తో సామాన్యులతో పాటు కార్మిక కర్షకులకు ఎలాంటి ఉపయోగం లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం మక్తల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడాబాబులకు కొమ్ముకాసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించిందని అన్నారు. తక్షణమే బడ్జెట్లో మార్పులు చేసి తిరిగి పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల కనీస వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ, ఉద్యోగ బద్రతల గురించి పట్టించుకోలేదన్నారు. దేశంలో ఉత్పత్తి రంగంలో కీలకమైన రైతులు, వ్యవసాయ కార్మికులు, సంఘటిత కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సమావేశంలో నాయకులు బలరాం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు గోవింద్‌రాజ్, జోషి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

## విద్యార్థులకు ఉగాది పచ్చడి వితరణ



విద్యార్థులకు ఉగాది పచ్చడి అందజేసిన దృశ్యం

**నారాయణపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని శ్రీహంసవాహిని ఉన్నత పాఠశాలలో శనివారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు షడ్రుచులను కలిపి పచ్చడిని తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరాది ఆరంభానికి ఉగాది వేడుక పునాది అన్నారు. ఈ ఏడాదికి విశ్వావసు నామ సంవత్సరంగా పిలుసామని, తెలుగు సంవత్సరాల్లో ఇది 39వ ఏడాది అని, కలియుగంలో 5,126వ సంవత్సరంగా తెలియజేశారు. సూర్య భగవానుడు ఈ ఏడాదికి అధిపతిగా ఉంటాడన్నారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులు కొత్త ఆలోచనలకు నాంది పలికి, చెడును దూరంగా ఉంచుతూ ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, నమ్రత, షమీనా, సౌజన్య, విజయ, అమల, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి



పింఛన్‌దారులతో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**అలంపూర్, మార్చి 29 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని బిజెపి నాయకులు నరసింహులు అన్నారు. శనివారం మండల పరిధిలోని తిమ్మాజి పల్లి గ్రామంలో పింఛను దారులతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారెంటీలు, వృద్ధాప్య పింఛన్లు పెంచుతామని ,కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలు, తులం బంగారు, రూ. 500 కే గ్యాస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే వాటిని విస్మరించారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## రాజ్యాధికారం కోసం యుద్ధం చేద్దాం




సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంఘాల నాయకులు

**బిజినేపల్లి, మార్చి29 ప్రభాతవార్త:** బహుజనులకు దక్కాల్సిన రావలసిన సమస్త రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం చేస్తూనే, మరో ప్రక్క రాజ్యాధికారం కోసం యుద్ధం చేద్దామని బడుగు బలహీన వర్గాల రాష్ట్ర నాయకులు మంగి విజయ్ అన్నారు. మహాత్మాజ్యోతి రావు పూలే విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులతో శనివారం సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడారు. వంగి విజయ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి ఎంతో గొప్పదని, ఆ మహానీయుడు అందించిన స్ఫూర్తితోనే బలహీన వర్గాల వారు రాజకీయ, ఆర్థిక తదితర రంగాల్లో ఎంతో ముందుకు వెళ్తున్నారని గుర్తు చేశారు. అంటరానితనం, అస్పృశ్యత రూపుమావడం కోసం ధైర్యంగాఆనాడే ముందుండి సంఘ దురాచారాలను ఎదుర్కొన్నారని, అటువంటి మహనీయుల అడుగు జాడల్లో నడిచి పేదల అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పిఎసిఎస్ చైర్మన్ నాయినోళ్ళ బాలరాజు గౌడ్ మాట్లాడుతూ అన్ని రకాలుగా అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాలకు అండగ నిలిచిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆటవిక రాజ్యం ఏలుతున్న రోజుల్లో జ్యోతిరావు పూలే సమాజసేవ నా ధ్యేయం, సమసమాజ స్థాపన తన ఆశయమని ప్రకటించి జ్యోతిరావు పూలే ఆయన సతీమణి సావిత్రీబాయిపూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సొంతంగా పాఠశాలలను నిర్వహించి, ఉచితంగా విద్యను అందించారని తెలిపారు. మండల కేంద్రంలో పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని కనివిని ఎరుగని రీతిలో నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంఘాల నాయకులు, వివిధ పార్టీల బీసీ మేధావులతో పెద్ద ఎత్తున చేపడతామని వివరించారు. కార్యక్రమంలో బీసీ నాయకులు అంతటి రాజేందర్ గౌడ్, సత్యశీల సాగర్, తుమ్మల అల్లోజీ, భగవంతు గౌడ్, ఇండ్ల శీను, మల్లేష్ గౌడ్, అనిల్ గౌడ్, ఆఫ్జల్ తదితరులున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీతిమ్మప్ప స్వామి దేవాలయం



**మల్దకల్, మార్చి 29 ప్రభాతవార్త :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం అమావాస్య సందర్భంగా నూతన విశ్వావసు నామ సందర్భంగా ముందు రోజే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనీ శ్రీ తిమ్మప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే దేవాలయంలో భక్తులు క్యూ లైన్ లో నిల్చుని దర్శనం చేసుకున్నారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా గదారం గ్రామానికి చెందిన వీరన్న సత్యమ్మ దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, ఈఒ సత్యచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

**నారాయణపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణం యాద్గిర్ రోడ్ అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం డా. క్యాతన్ వెంకట్ రమణ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు స్వామివారి మూల విరాట్ విగ్రహానికి అభిషేకం పుష్పా లంకరణ నైవేద్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, శేఖర్ రెడ్డి, బాల్ రాజ్, రవి,సూరి, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## జోగులాంబ సన్నిధిలో ప్రముఖులు



జోగులాంబ అమ్మవారిని దర్శించుకుంటున్న ప్రముఖులు

**అలంపూర్, మార్చి 29 ప్రభాతవార్త :** ప్రముఖ శైవక్షేత్రం అష్టాదశ శక్తి పీఠాల్లోఒకటైన ఐదవశక్తిపీఠం అలంపూర్ శ్రీజోగులాంబ,బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఆదాయపు పన్ను శాఖప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మిథాలి మధుస్మిత శనివారం దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో అర్చకులు వారికి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆకట్టుకున్న మునిరంగ స్వామి నాటక ప్రదర్శన

**రాజాపూర్, మార్చి 29 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలం తిరుమలాపూర్‌గ్రామంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ ఆదిచింతల ముని రంగస్వామి స్టేజి నాటక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంటుంది. శుక్రవారం రాత్రినిర్వహించిన నాటక ప్రదర్శనలో విజయ క్రాంతి రిపోర్టర్, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన మలగల భీమయ్య విష్ణుమూర్తి పాత్రలో పలువురుని అలరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కనుమరుగవుతున్న నాటక ప్రదర్శనలను తిరిగి పునరుజీవం పోసేందుకే ఈ నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.రాజాపూర్ మండలంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నాటక ప్రదర్శనను తిలకించారు.

## జాజాపూర్ హైస్కూల్లో ఉగాది వేడుకలు

**నారాయణపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి పండుగలు ప్రతీకలనీ అన్నారు. ప్రకృతితో ముడిపడి విలువలతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవడం మన గొప్పతనమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల వేషధారణలు ఎంతో ఆకర్షణీయంగా నిలిచారు. అనంతరం పచ్చడి వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మధుసూదన్ రావు, మంగళ, నిర్మల, లక్ష్మణ్ శశిరేఖ, శ్రీదేవి, శిరీష, నరసింహ, రఘు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీలకతీతంగా ప్రజా పరిపాలన..

### అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే డా. కూచకుళ్ల రాజేష్ రెడ్డి



కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**బిజినపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పార్టీలకతీతంగా ప్రజా పరిపాలన కొనసాగుతుందని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమఫలాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం కళ్యా ణలక్ష్మి చెక్కుల పంపిణీ నిర్వహించారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు పేదలకు అందేలా సేవకుడిలా పని చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి పేదల జీవితాల్లో సంతో షాన్ని చూడాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిద్దె రాములు, మాజీ సర్పంచులు అమృత్ రెడ్డి, గంగనమోని తిరుపతయ్య, కత్తె ఈశ్వర్, మస్కూరి బంగారయ్య, రామన్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**అలంపూర్, మార్చి 29 ప్రభాతవార్త :** ఎన్టీఆర్ పథకాలు దేశానికే ఆదర్శమని బడుగు ,బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడిన మానవతావాది ఎన్టీఆర్ అని టిడిపి సీనియర్ నాయకులు పూర్ణచంద్ర రావు అన్నారు. శనివారం శాంతినగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన తెలుగు ప్రజల గుండెచప్పుడు ఎన్టీఆర్ అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని టిడిపి పార్టీని స్థాపించి తనదైన శైలిలో రాజకీయాలలో పెను ప్రకంపనలు సృష్టించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కురువ కిష్టన్న, చాణిక్య, సుభాష్ చంద్రబోస్, వెంకటరామయ్య, సాయి శేఖర్, పున్నారావు తదితరులు పాల్గొన్నారు .

## విశ్వావాసు నామ సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

**నారాయణపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :** ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఓ ప్రకటనలో మాట్లా డుతూ నారాయణపేట జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పండుగను ప్రజలంతా ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్పీ తెలిపారు. తీపి, చేదు, కష్ట, సుఖాలు తెలిసిందే జీవితం అని, ఆ జీవితంలో ఆనందోత్సాహాలు పూయించెందుకు ఉగాది వచ్చిందన్నారు. కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో సంతోషంగా ఉగాది పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచ మానవాళికి అన్నం పెట్టే రైతన్నలు పాడిపంటలతో సిరిసంపదలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎస్పీ కోరారు. ప్రజలంతా సంతోషంగా తమ పండుగలను జరుపుకోవాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం : మాజీ సర్పంచ్



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మార్చి 29 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన సేవకుల మధు అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మృతుడి తల్లి అలివేలుకు ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ చైర్మెన్ కొమ్మ గోని రవి గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ బాల్‌జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎముక రవి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెరుమల్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న గీతం స్కూల్ ఇంగ్లీష్ ఫేర్

**నారాయణపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలోని గీతం స్కూల్లో ఇంగ్లీష్ ఫేర్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని తిలకించిన విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు అభినందించారు. విద్యార్థుల వేషధారణలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పల్లవి విజయభాస్కర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు




**నారాయణపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలోని జామా మసీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింలు జరుపుకునే పండుగలలో అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ పండగ అని నెల రోజులపాటు ఉపవాస దీక్షలతో ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకుంటారన్నారు. ముస్లిం సోదరులందరికీ ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా కులా మతాలకతీతంగా తమ పండుగలను సోదర భావంతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, ఖాజమియా, మహమ్మద్ మీర్, కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**చిన్న చింతకుంట, మార్చి 29 ప్రభాతవార్త:** మతసామరస్యానికి ప్రతీక నిలిచే పండుగలను సంతో షంగా జరుపుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని సంత బజార్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. అంతకుముందు ముస్లిం సోదరులకు పండ్లు, ఖర్జూరాలను తినిపించి ఉపవాస దీక్షలను విరమింప చేశారు. ముస్లిం సోదరులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి ,విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టెం శివకుమార్, వెంకటేష్, మైనార్టీ నాయకులు మహమూద్, వజీర్ బాబు, ఫారుక్, ఖజమైనదిన్, అహ్మద్, రహమత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణకు సన్నద్ధం కావాలి

- ◆ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానీయొద్దు
- ◆అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది పని చేయాలి
- ◆మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 29 ప్రభాతవార్త:** 2024 25 యాసంగి (రబీ)ధాన్యం మార్కెట్ కు రానున్న నేపథ్యంలో ధాన్యం సేకరణకు పౌరసరఫరాలు, వ్యవసాయ,జిల్లా గ్రామీణా భివృద్ధి శాఖ,సహకార అనుబంధ శాహాలు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడిఓసి)లో ఐకెపి ఎపిఎంలు, పిఏసిఎస్ కార్యదర్శులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులు, మండల వ్యవసాయ అధికారులు, రైస్ మిల్లర్లతో యాసంగి వరి ధాన్యం కొనుగోలు 2024,25 సన్నాహక,అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఈ యాసంగిలో వరి పంటకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రేడ్ ఏ రకానికి రూ. 2320/ సాధారణ రకానికి రూ. 2,300/ మద్దతు ధరను ప్రకటించాయని, అంతేకాకుండా సన్న ధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాల్ కు రూ. 500 /రూపాయలు బోనస్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రబీలో జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష 25 వేల ఎకరాల్లో సాగయ్యిందని, 3 లక్షల ఒక వేయి 748 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం జిల్లాలో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. మార్కెట్‌కు 2 లక్షల 86 వేల 660 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందని, ఇందులో మిల్లర్లు 1,38,804 మెట్రిక్ టన్నులు ,సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా 1,47,856 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ లో 176 కొనుగోలు కేంద్రాల ద్వారా 91885 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సన్న ధాన్యం కు రూ.31 కోట్ల బోనస్ రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు వెల్లడించారు. ఈ రబీలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను ప్రభుత్వ ఆదేశాల ననుసరించి ఐకెపి ద్వారా ఎక్కువ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు . ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం రాక ననుసరించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆమె సూచించారు. జిల్లావ్యాప్తంగా 188 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో ఐకెపి ద్వారా 102 సహకార శాఖ పిఏసిఎస్ కేంద్రాల ద్వారా 82, డిసిఎంఎస్.ద్వారా 4 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, మార్కెట్ కు వచ్చే ధాన్యం ఆధారంగా కొనుగోలు కేంద్రాలను పెంచడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో,అన్ని రకాల వాహనాల రవాణాకి అనుకూలంగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి కొనుగోలు కేంద్రం నందు సన్న ధాన్యం,దొడ్డు ధాన్యం వేరు వేరుగా కౌంటర్‌కు ఏర్పాటు చేయాలని అన్నారు. రబీ ధాన్యం కొనుగోలుకు 37 లక్షల గన్ని బ్యాగులు అవసరం అవుతాయని కలెక్టర్ తెలిపారు. గత ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో గుర్తించిన లోపాలన్నింటిని రబీ ధాన్యం సేకరణ సందర్భంగా సరిచేసుకోవాలని ఆమె చెప్పారు. వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు ,డిఆర్డిఏ, తూనికలు కొలతలు ,అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఎవరి పని వారు నిర్వర్తించాలని, ఎక్కడ తప్పులకు అవకాశం ఇవ్వకూడదని, ధాన్యం కొనుగోలులో ఏవైనా తప్పులు చేసిన, లేదా అందుబాటులో లేకున్నా ఇబ్బందులు సృష్టించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కై అన్ని కేంద్రాల వద్ద కాలిపర్స్ తో పాటు, ధాన్యం శుభ్రపరిచేయంత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి పత్రికలలో వచ్చే వార్తలకు సంబంధిత కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు, అధికారులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని , ధాన్యం కొనుగోలుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. రైతులు ధాన్యం తేమ శాతం 17 శాతానికి మించకుండా ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రం నందు సన్న ధాన్యం నింపు గోనె సంచులను ఎర్ర ధారంతో,దొడ్డు రకం ధాన్యం నింపు సంచులను ఆకు పచ్చ దారంతో కుట్టి వేయాలని అన్నారు. ధాన్యం రవాణాకు పౌర సరఫరాల సంస్థ కాంట్రాక్టర్ ల ద్వారా లారీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత కొనుగోలు కేంద్రం ట్యాగ్ చేసిన మిల్లుకు మాత్రమే ధాన్యం రవాణా చేయాలని అన్నారు. మిల్లర్‌లు కొనుగోలు కేంద్రం నుండి వచ్చిన ధాన్యం ను జాప్యం లేకుండా అన్ లోడింగ్ చేసుకోవాలని అన్నారు వ్యవసాయ అధికారులు వరి కోతలు షెడ్యూల్ పక్కాగా అనుసరించి రైతులకు అవగాహన కలిగించాలని,అదే విధంగా వాతావరణ పరిస్థితులపై కూడా రైతులను అప్రమత్తంగా ఉండేలా సమాచారం అందించాలని అన్నారు. తహాశీల్దార్ లు,వ్యవసాయ అధికారులు హార్వెస్టర్‌ల కదలిక లపై నియంత్రణ ఉంచాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లకు, వ్యవసాయ అధికారులకు ధాన్యం కొనుగోళ్ల పై అవగాహన ,శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసినందుకు 3608 టార్పాలిన్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, 188 క్యాలిపర్లు,302 తూకం కొలిచే యంత్రాలు,తేమ శాతం నమోదు యంత్రాలు 216, ప్యాడి క్లీనర్ లు 195 ఉన్నాయని , జిల్లాలో 68 రైస్ మిల్లులు ఉండగా 2 లక్షల 2 వేల 750 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసే సామర్థం ఈ రైస్ మిల్లులకు ఉందని వెల్లడించారు. ఎస్.పి.డి జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ధాన్యం ను ఆరబెట్టేందుకు హైవే రోడ్లపై పోయడం జరుగుతుందని,రోడ్లపై ఆరబోయడం కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఈ విషయంపై పోలీస్,సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు.. హార్వెస్టర్ ఆపరేటర్‌లతో ఎస్‌హెచ్ఓ, తహాశీల్దార్‌లు ,వ్యవసాయ అధికారులు సమావేశం నిర్వహించి వరి కోతలపై వారికి వివరించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ ఓపిఎంఎస్‌లో వివరాలు సక్రమంగా నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో, అవసరమైన ఫ్లెక్సీ బ్యానర్, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రచార సామాగ్రి, హామాలి అన్నింటిని సిద్ధం చేసుకోవాలని తెలిపారు. హర్వెస్టర్ లు 18నుంచి 20 ఆర్‌పిఎం వేగంతో పని చేసేలా చూడాలని, ఏ గ్రామంలో ఏ పొలంలో వరి కోతలు చేయాలి వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రవినాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ డిసిఓ శంకరాచారి, డిఆర్డిఓ నర్సింహులు , జిల్లా మార్కెటింగ్ అధికారి బాల మణి, లీగల్ మెట్రాలజీ అధికారి రవీందర్ అధికారులు తదితరులు వారి శాఖల ద్వారా నిర్వర్తించే విధులపై వివరించారు. ఈ సమావేశానికి జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది హాజరయ్యారు

## అల్లా దీవెనలు అందరిపై ఉండాలి



ఉపవాస దీక్షలను విరమింపజేపిస్తున్న మాజీ ఎమ్మెల్యే

- -ముస్లిం సోదర సోదరీమణుల కఠోర ఉపవాస దీక్షలు ఫలించాలి
- -ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు
- -మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 29 ప్రభాతవార్త:** అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే కఠోర ఉపవాస దీక్షలు ఫలించాలని నాగర్ కర్నూల్ మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్స్ హాల్‌లో రంజాన్ పండుగ సందర్భంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే అల్లా బోధనలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమైనవి, సర్వమతాలను సమానంగా చూసేదే బీఆర్ఎస్ పార్టీ అని, గత ప్రభుత్వంలో కేసీఆర్ నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా,మజీద్ ఇమామ్, మోజాన్‌లకుపారితోషకం అందించేవారని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా లేదు,కేవలం ఇఫ్తార్ విందులతో సరిపెడుతున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితేనే అన్ని వర్గాల వారికి మంచి రోజులు వస్తాయన్నారు. సమాజం బాగుండాలని ప్రకృతి కరుణించాలని ముస్లిం సోదరులు చేస్తున్న కఠోర ఉపవాస దీక్షలు ఫలించాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పెద్దదిగా భావించే రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా కుటుంబ సభ్యులతో కలిసిమెలసి జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు సంవత్సరాది ఉగాదిని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలి

- -జిల్లా ప్రజలందరికీ శ్రీ విశ్వవాసు నామ సంవత్సర శుభాకాంక్షలు
- -నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 29 ప్రభాతవార్త:** తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వవాసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఆదివారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండగను ప్రజలు ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉగాది పండగతోనే అన్ని పండగలు ప్రారంభమవుతాయని, కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. తెలుగు ప్రజలకు ఉగాది పండగా ఎంతో ప్రాముఖ్యమని ఈ పండగ అంటేనే షడ్రుచుల సమ్మేళనమని తీపి, చేదు, వగరు, పులుపు కలిపిన సమ్మేళనమే ఉగాది పచ్చడి అని దీనిలో మన జీవిత భావాలను తేలిపే అనేక అంశాలు ఉన్నా యని కలెక్టర్ పేర్కొన్నారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఉగాది పండగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు.

## రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### - సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం



సమావేశంలో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం

**కల్వకుర్తి, మార్చి 29 ప్రభాతవార్త:** ప్రభుత్వాసుపత్రికి వైద్య సేవల కొరకు వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్, నర్సింగ్ సిబ్బందితో శనివారం ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ శివరాం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రతి ఒక్కరు సమయ పాలన పాటించాలని, నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో రోగుల పట్ల స్పందించాలని, మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి మనకు దగ్గరలో జనరల్ ఆసుపత్రికి రెఫర్ చేయాలని, ఆసుపత్రిలో రోగులవద్ద ఎలాంటి డబ్బులు ఆశించకుండా మెరుగైన వైద్య సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకొని రావాలన్నారు. రోగులకు వైద్య సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు యశోద, పాండురంగ, షకీల్, విజయకుమార్, ఉదయ్, నర్సింగ్ సూపరెంటెంట్ శిరోమణి సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ సునీత, నర్సింగ్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉంటాం..

### మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్, మార్చి 29 ప్రభాతవార్త:** రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని విధాలుగా అండగా ఉంటామని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మక్తల్ పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయం వద్ద పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌కి సంబంధించి రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ విషయంలో రైతులెవరు ఆందోళన చెందే అవసరం లేదన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ రామచందర్, మాజీ జడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, డిటి పుష్పలత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కోళ్ల వెంకటేష్, కావలి తాయప్ప, వల్లంపల్లి లక్ష్మణ్, శాలం, చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని పరామర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే





ఎస్ఎస్.బాబు కుటుంబాన్ని పరామర్శించిన దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 29 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఓ దినపత్రికలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.ఎస్ బాబు కుమారుడు యోగి వర్మ (27) హైదరాబాద్‌లో షటిల్ ఇండోర్ స్టేడియంలో షటిల్ ఆడుతూ గుండెపోటుతో గత నెల 22 రాత్రి మృతి చెందాడు. యోగి వర్మ అంత్యక్రియలు ఆంధ్రాలో అమ్మమ్మ ఊరు శ్రీకాకుళంలో నిర్వహించారు. ప్రస్తుతం ఎస్.ఎస్.బాబు కుటుంబం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికికు చేరుకున్నారనే సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కుచుకుళ్ల రాజేష్‌రెడ్డి తన కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్య పడవద్దని,అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వారితోపాటు సీనియర్ పాత్రికేయులు విజయ్ కుమార్ గౌడ్, కందికొండ మోహన్, వెలుగు సత్యం, మల్లేష్ ,ప్రదీప్, విజయ్ క్రాంతి మల్లేష్,18 వ వార్డు కౌన్సిలర్ జక్క రాజ్ కుమార్ రెడ్డి,పాపిరెడ్డి, శ్రీనగర్ కాలనీవాసుల జానకి రాములు, కృష్ణారెడ్డి బాలునాయక్, యుగంధర్ రెడ్డి తదితరులు పరామర్శించారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఎస్.ఎస్.బాబు కుటుంబాన్నిపరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## పది పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఈవో

**బిజినేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:** పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా పరీక్షలు ప్రశాంతంగా రాయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా చర్యలుతీసుకోవాలనిచీఫ్‌సూపరిం టెండెంటట్‌నరహరి,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ అంజయ్యలకు సూచించారు.

## యువత క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు

### నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

**నారాయణపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :** క్రీడల్లో యువత రాణిస్తే మునుముందు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అన్నారు. శనివారం దామరగిద్ద మండలం లోకుర్తి గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. అట్టి పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత గ్రామస్థాయి క్రీడలకే పరిమితం కాకుండా జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి గ్రామానికి మండలానికి మంచి గుర్తింపు తేవాలన్నారు. యువత చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ రాణించాలన్నారు.క్రీడల్లో రాణిస్తే ముమ్ముందు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం మండల, గ్రామ ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో పాటు గ్రామ నాయకులు సాయికిరణ్, రాజు, నారాయణరెడ్డి , రాచప్ప, సుదర్శన్, కాజిబా తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే